teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 303 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 16 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అంగన్వాడీ కేంద్రాలను ఒంటి పూట నిర్వహించాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు



హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ఎండలు ముదురుతున్న నేపథ్యంలో శనివారం నుంచి అంగన్వాడీ కేంద్రాలను ఒంటి పూట నిర్వహించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాలతో పాఠశాలల తరహాలోనే అంగన్వాడీలకు శనివారం నుంచి ఒంటి పూట అంగన్వాడీలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించి పిల్లలను సకాలంలో తమ తల్లిదండ్రులకు అప్పజెప్పాలని ఆమె కోరారు.

# రెండోసారి నేనే ముఖ్యమంత్రి

### మొదటిసారి బీఆర్ఎస్ పై వ్యతిరేకతతో అధికారం

రెండోసారి మాత్రం మాపై నమ్మకంతోనే
సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు
గతంలో నేను చెప్పిందే జరిగింది.. భవిష్యత్తులో అదే జరుగుతుంది
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండోసారి సీఎంగా ఎన్నిక కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, మొదటిసారి ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో మాకు ఓటు వేసారు. కానీ రెండోసారి మాత్రం మాపై నమ్మకంతోనే ఓటు వేస్తారు అని స్పష్టం చేశారు.











## ఇందిరమ్మ ఇళ్లపై తెలంగాణ సర్కార్కు కేంద్ర బిగ్ షాక్

### లబ్ధిదారుల ఎంపికపై మరో సర్వే చేయాలని ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, మార్చి 15 (తీన్మార్ న్యూస్ ): తెలంగాణ సర్కార్కు కేంద్ర బిగ్ షాక్ ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై మరో సర్వే చేయాలని కేంద్రం ఆదేశించింది. కేంద్రప్రభుత్వం రూపొందించిన యాప్లో వివరాలు నమోదు చేస్తేనే నిధులిస్తామని సెంట్రల్ గవర్నమెంట్ తెలిపింది. కేంద్రప్రభుత్వం నిర్ణయంతో ఇళ్ల పంపిణీపై సస్పెన్స్ నెలకొంది. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం 23లక్షల మంది లబ్ధిదారులను ఫైనల్ చేసింది. రాష్ట్రప్రభుత్వం ఫైనల్ చేసిన జాబితాను పరిగణలోకి తీసుకోలేమని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే చాలామంది ఇందిరమ్మ ఇళ్ల వస్తున్నాయని ఎన్నో ఆశలతో ఉన్నారు. కేంద్ర ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలా ముందుకెళ్తోందో చూడాలి మరి.

## కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు

శాసనసభలో సీఎం స్పీచ్ ను బహిష్కరించాం
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును రేవంత్ రెడ్డి కోరుకున్నారని అందుకే శనివారం శాసనసభలో

మిగతా 2 లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఉద్రిక్తత

02

కేసీఆర్పై విమర్శలను నిరసిస్తూ శాసన మండలి నుంచి వాకౌట్

## లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం

### కావాలనే ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

### బీఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్



హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన కేవలం 3 నెలల్లోనే రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దీనిపై కావాలనే ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఫైర్

మిగతా 2 లో



## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై సీఎం ప్రసంగం

హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం ఉభయ సభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రెండు గంటల 25 నిమిషాల పాటు మాట్లాడారు. సీఎం రేవంత్ ప్రసంగంలో భాగంగా సోషల్ మీడియాలో పోస్టులపై కన్నెర్రజేశారు. హద్దు దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని

మిగతా 2 లో

## డ్రగ్స్ కేసులో పట్టుబడితే కరెంటు, నీళ్లు కట్

### డ్రగ్స్, గంజాయి నివారణకు పూర్తి స్థాయి చర్యలు

### స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి



.. వివరాలు 2లో



## జగదీశ్ రెడ్డి హావభావాలు బాగలేవ్

02

సెషన్స్ చివరి నాటి ఎథిక్స్ కమిటీ ఏర్పాటు
మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు చిట్ చాట్

## బేగంపేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్, మార్చ్ 15 (తీన్మార్ న్యూస్): బేగంపేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా దేశవ్యాప్తంగా 1200 స్టేషన్లు ఆధునీకరణ చేస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణలో

మిగతా 2 లో




## 2026 పద్మ అవార్డులకు నామినేషన్లు ప్రారంభం

న్యూ ఢిల్లీ, మార్చి 15 (తీన్మార్ న్యూస్): వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డులు- 2026 నామినేషన్లు శనివారం ప్రారంభమయ్యాయి. పద్మ అవార్డులకు

మిగతా 2 లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

### అనవసరంగా అర్థాంతరంగా వ్యవహరించడం సబబు కాదు



.. వివరాలు 4లో

## బెట్టింగ్ యాప్స్ విషయంలో చుక్కలు చూపిస్తున్న వీసీ సజ్జనార్

### ఇన్ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచనలు




.. వివరాలు 2లో

# జిల్లాలో లాంచనంగా ప్రారంభమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యాబోధన





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ప్రాథమిక పాఠశాలల విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యా బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట ఎంపీపీఎస్ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యాబోధన కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యా బోధన కార్యక్రమం నిర్వహణపై ఈ నెల 11న రాష్ట్రస్థాయిలో ఒక రోజు క్వాలిటీ కోఆర్డినేటర్స్ మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మెరుగైన సామర్థ్యాలు అనగా చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రక్రియలలో మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడంలో భాగంగా కృతృమ మేధతో విద్యా బోధన ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడినట్లు తెలిపారు. 3, 4 మరియు 5వ తరగతులు అభ్యసిస్తున్న విద్యార్థులకు భాష, గణితంపై కృత్రిమ మేధ ఏఐ ద్వారా పాఠాలు బోధిస్తారని సూచించారు. ఈ తరహా బోధన ద్వారా విద్యార్థి స్థాయిని పరీక్షించి వారి స్థాయికి అనుగుణంగా సులభతరం నుండి కఠినతరం వరకు విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా బోధన విద్యార్థులలో విషయం పట్ల అవగాహన మరియు ఆసక్తిని పెంపొందిస్తుందని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఏఐతో మదింపు చేయడంతో పాటు వారి పురోగతిని పరిశీలించి నివేదిక రూపొందిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా వేగాన్ని, కచ్చితత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించవచ్చని సూచించారు. సృజనాత్మకంగా ఆలోచించేవారికి ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగకరమని ఆయన తెలిపారు. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అలాంటి విద్యార్థులు ఆసక్తితో స్వతహాగా నేర్చుకునే విధంగా ఈ బోధన జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యను గుర్తించి సామర్థ్యాల పెంపునకు ఎలా సాధన చేయాలో ఏఐ కార్యక్రమం తోడ్పడుతుందని, జిల్లాలో భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట ప్రాథమిక పాఠశాల మరియు కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏఐతో విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని ఇది చాలా సంతోషమని ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో ఏఐ బోధన కార్యక్రమ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థుల సామర్థ్యాల సాధనకు, విద్యార్థి స్థాయిని గుర్తించి అనుగుణమైన బోధనను చేపట్టడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని, దీనితో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ బోధన క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు సాధించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేదతో బోధన కార్యక్రమాన్ని ప్రారంభించి ఏఐ తో బోధన విద్యార్థులు పూర్తి అవగాహనను పెంపొందించుకునే అభ్యసన ఫలితాలు, వెనుకబడిన విద్యార్థులలో వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి, అర్థవంతంగా విషయ బోధన చేపట్టడానికి ఏఐ విద్యాబోధనలో ఎంతగానో సహకరిస్తుందని వివరించారని తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా ఏఐతో బోధన కార్యక్రమ అమలుకు ప్రస్తుతం గుర్రంపేట, చింతకాని పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి తద్వారా ఎక్కువ పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలుకు సన్నాహం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఏఐ క్వాలిటీ కో ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ప్రజావాణి
ఈ కార్యక్రమం నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతో
టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని సూచించారు. వచ్చే సోమవారం నుండి ఉదయం 10.30 గంటల నుండి అన్ని మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలపై దరకాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ఎన్ని దరకాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయో జిల్లా అధికారులు, తహసీల్దార్లు నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అధికారులు, మండల కేంద్రంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, హాజరు నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు. సెలవులు కొరకు ముందస్తు తన అనుమతి తీసుకోవాలని, తదుపరి ప్రజావాణికి హాజరయ్యే సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ముందస్తు లేకుండా గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారంలో కనీసం రెండు రోజులకు తగ్గకుండా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లను తనిఖీ చేయాలని, తనిఖీ నివేదిక అందచేయాలని ఆదేశించారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చట్టబద్ధత కల్పించాలి

**మూడవరోజు నిరసన దీక్షకు బిఆర్ఎస్ మద్దతు**




ఆత్మకూర్ మార్చ్ 15 తీన్మార్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలు నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ నియమకాలు చేపట్టాలని మంత్రివర్గంలో కూడా మాదిగలకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 2 రోజుల నుంచి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో నిరసన దీక్ష కార్యక్రమాలు నిర్వహించారు. మూడవ రోజు ఆత్మకూరు మండల బారాస పార్టీ నిరసన దీక్షకు మద్దతు పలికారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగుల ఫలితాలను వెల్లడించడం సరైనది కాదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్లు వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికే న్యాయం చేయాలని ఆత్మకూరు మండలం బారాస పార్టీ అధ్యక్షులు ఎం రవి కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు వీరేశలింగం మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాసన్న కర్రె శ్రీను కొత్తబోయ శేఖర్ రియాజ్ ఎమ్మార్పీఎస్ నాయకులు అజపాగ లక్ష్మన్న ఎనుముల సోంబాబు అజపాగ మాసన్న కృష్ణ కుమార్ టి జానకి రాములు కిషోర్ కుమార్ మురళి రాము ఎమ్మార్పీఎస్ పిన్నంచర్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**రాజ్యాంగాన్ని ఖునీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రతిపక్షాన్ని గొంతు**

**నొక్కి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్**

**ఆత్మకూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ**

**అధ్యక్షులు ఎం.రవి కుమార్ యాదవ్**



ఆత్మకూరు మార్చి 15 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో ఆత్మకూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖుని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వానికి వ్యతిరేకంగా ఆత్మకూరు మండలం బారాస పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ప్రజల తరపున శాసనసభలో బారాస ఉంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని భయంతో సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా బారాస పార్టీ గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా రేవంత్ నియంత్రతత్వ పకడాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి మహారాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బారాస పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు ఎం రవి కుమార్ యాదవ్ సీనియర్ నాయకులు మొగిలి శ్రీధర్ గౌడ్ వీరేశలింగం మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ కోటేష్ లక్ష్మీకాంత్ రెడ్డి చెన్నయ్య పిన్నంచర్ల మాసన్న గడ్డం భీమన్న రియాజ్ ఆలీ పుట్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



వరంగల్ జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్యాడ్ మరియు పెన్నులు అందజేత

**- తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్**




దేవరకద్ర ప్రతినిధి,మార్చి15(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనంతపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ గత కొంతకాలంగా సామాజిక సేవ కార్యక్రమాల భాగంగా ఎప్పటిలాగే ఈసారి కూడా ఆమడబాకుల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పాఠశాలలో 45 మందికి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు మరియు ఆకుల వెంకటయ్య,అధ్యాపకులు మరియు కొత్త గంగాధర్,మందడి సురేందర్,దాసరి సాయి,నవాజ్,మందడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకూడదు

**డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): సమాజంలోని ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, అయినప్పటికీ వినియోగదారుల హక్కుల గురించి, విధుల గురించి చాల మందికి అవగాహన లేదని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు. కొడవటంచ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన న్యాయసేవాధికార సంస్థ స్టాల్ ను శనివారం ఆమె సందర్శించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సందేశాన్ని ఇచ్చారు. నిత్య జీవితంలో అందరం చిన్నదో పెద్దదో, ఏదో ఒక వస్తువు కొంటునే ఉంటామని అన్నారు. అవగాహన రాహిత్యం వలన ఇటు వినియోగదారులకు అటు ఆర్థిక వ్యవస్థకి నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ పాలకవర్గం



పరకాల, మార్చి 15 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం మల్లక్క పేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.దేవాదాయ శాఖ నుండి వచ్చిన ఉత్తర్వులను ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం సభ్యులను ఎంఎల్ఏ అభినందించారు.

## పల్లె లక్ష్మి పార్థివ దేహానికి నివాళు లర్పించిన మండ్ల రామకృష్ణ



ఆత్మకూర్ మార్చ్ 15 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామానికి చెందిన పల్లె హనుమంత రెడ్డి భార్య పల్లె లక్ష్మి అనారోగ్యం కారణం చేత శనివారం రోజు మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఆత్మకూరు మండల మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండ్ల రామకృష్ణ లక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రాగడ సానుభూతి తెలిపారు. వీరి వెంట మూలముల గ్రామ మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎండి షరీఫ్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో 144 సెక్షన్ అమలు**

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 9492585375**



మాహబూబాబాద్ జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ, సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (46) సెంటర్లలో బాయ్స్ (4189), గర్ల్స్ (4005), మొత్తం (8194) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదు-పాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. హాల్ టికెట్ల డౌన్లోడ్ విషయం, సెంటర్ల వివరాలు తదితర అంశాల కోసం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, నెంబర్, 9492585375, లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డేఓ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, డిపి.ఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, రవీందర్,డిపోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణ బృంద, ఆర్బిఎస్కే ప్రోగ్రాం సిబ్బంది సమీక్ష



ములుగు జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శనివారం, మాతా శిశు సంరక్షణ బృంద సిబ్బంది మరియు ఆర్బిఎస్కే ప్రోగ్రాం సిబ్బంది సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఆరోగ్య కార్యకర్త మరియు ఆశా కార్యకర్తల సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ప్రణాళికల యుతంగా, గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపాలని, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహార పట్ల అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు ఉపయోగాలు మరియు సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నే ప్రసూతులను చేయించుకోవాలనే విషయాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, సమయానుకులంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని బాలింతలకు తెలియజేయాలని, డి ఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు తెలిపారు. అలాగే ఆర్బిఎస్కే కార్యక్రమంలోని భాగంగా జిల్లాలోని అన్ని హాస్టలను, పాఠశాలలను మరియు అంగన్వాడి సెంటర్లలోని స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని, పాఠశాల మరియు హాస్టల్ విద్యార్థులకు వడదెబ్బ వల్ల కలిగే నష్టాలను తెలియజెప్పి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్. పవన్ కుమార్, డాక్టర్ .రణధీర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఆర్బిఎస్కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డాక్టర్స్ సిబ్బంది ,మాతా శిశు సంరక్షణ వైద్యులు మరియు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలుపై సమీక్షా



పరకాల, మార్చి 15 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీ లు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

## ఉచిత డ్రైవింగ్ కోర్సు లో హెవీ, తేలికపాటి మోటారు వాహనం శిక్షణ

మహబూబాబాద్ జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా నిరుద్యోగ బి.సి యువతి యువకులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్, హైదరాబాద్ నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సులో HMV (హెవీ మోటారు వాహనం ) LMV (తేలికపాటి మోటారు వాహనం ) శిక్షణ కోసం దరఖాస్తు లను ఆహ్వానిచుచున్నదని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవింగ్ HMV, LMV శిక్షణ కాలం వ్యవది 38 రోజులు (అనగా 304 గంటలు ) ఈ శిక్షణ పూ-ర్తయిన తర్వాత, సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యం హకీంపేట్, హైదరాబాద్ లోని TA & ZSTC (TGRTC) ద్వారా అందించబడుతుందని అన్నారు.

**అర్హత ప్రమాణాలు** (LMV)

1.వయస్సు కాలం : 18 నుండి 45 సంవత్సరాలు వరకు MV కొరకు 20 నుండి 45 సంవత్సరాలు వరకు HMV కొరకు

2. విద్యార్హత : 8వ తరగతి ఉత్తీర్ణత

3. పత్రాలు /సర్టిఫికెట్లు తప్పనిసరి : (1) అధార్ కార్డ్, (2) కుల దృవీకరణ పత్రం, (3) ఆదాయ దృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతం : రూ .1.50 లక్షలు, పట్టణ ప్రాంతం : రూ.2 లక్షలు - 2024-25 సంవత్సరంనకు సంబదించినవి),(4) 3 పాస్ పోర్ట్ ఫోటోలు & (5) LMV లెర్నింగ్ లైసెన్స్ (LLR) - LMV అభ్యర్థులకు మరియు HMV లెర్నింగ్ లైసెన్స్ (LLR) - HMV అభ్యర్టులకు.

ఆసక్తి కలిగిన నిరుద్యోగ బీసీ యువతి యువకులు అభ్యర్థులు దరఖాస్తు పత్రాలను వారి సంబందిత జిల్లా బీ,సీ అభివృద్ధి కార్యాలయ్యనికి (District B.C Development office) IDOC Mahabubabad 1st floor, Room no. F17, పని వేలలో సంప్రదించగలరని, చివరి తేది 15-03-2025 నుండి 31-03-2025 సాయంత్రం 5.00 గం : వరకు పూర్తి సర్టిఫికేట్ల తో సమర్పించాలని అన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగులకు వెనుకబడిన తరగతుల యువతి యువకులకు ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే నాయినిని కానీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు



హనుమకొండ, మార్చి 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణాలో రాష్ట్రంలో కాని వరంగల్ జిల్లాలో కాని మీరు చేసింది ఏమి లేదు ఉద్యమాలతో ప్రజలను మోసం చేసిన మీరు ఈరోజు నాయిని రాజేందర్ రెడ్డిని కానీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని జిల్లా మీడియా కంమునికేషణ్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి అన్నారు. ఈ రోజు హన్మకొండ 59 వ డివిజన్ పార్టీ కార్యలమలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి పై మాజీ ఎం.ఎల్.ఏ. నన్నపు నేని నరేందర్ చేసిన తీవ్ర వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. వారు చేబుతునారు ఎం.ఎల్.ఏ. నాయిని గారికి ఎక్స్పీరియన్స్ లేదు అని మీరు మర్చి పోతున్నారు గత 35 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఉన్నారు. మీ లెక్కన వివిధ స్కీంలో నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో ఎంత కమీషన్ నొక్కుదామా, కంట్రాక్టర్ కమీషన్ ఇవ్వకపోతే పనులు ఎట్లా ఆపాలో మా నాయిని అన్నకు ఎక్స్పీరియన్స్ లేదు మేరు చేసిది తప్పులు చెప్పేది గొప్పలు పోరాటాలు ఉద్యమాల్ పేరుతో పబ్బంగడపడం మీకు వన్నెతో పెట్టిన విద్య మేరు నీఖార్సులైన నాయకులైతే మాము నూర్ ఎయిర్ పోర్ట్ ఎందుకు తేలేదు కాళోజి కళాక్షేత్రం ఎందుకు పూర్తి కాలేదు. వర్షాకాల సమయంలో వరదలతో హన్మకొండ నగరం మునిగిపోతే మేరు ఎందుకు ప్రత్యామ్నాయం చేయలేదు ఈ పది సంవత్సరాలల్లో, కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయని రాజేందర్ అన్న నాయకత్వంలో నయీం నగర్ బ్రిడ్జికి నిధులు తీసుకు వరద ముంపుకు కాకుండా శాశ్వత పరిష్కారం చేసింది నాయిని అన్న. మీరు అభివృద్ధి చేసి ఉంటె ప్రజలు మిమ్ములను ఎందుకు ఓడించారో చెప్పాలి. 30 ఏళ్ల సుధీర్గ రాజకీయ జీవితంలో నిత్యం ప్రజల పక్షాన నిలిచినా నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి పదేళ్ళ పాలనలో చిత్ర హింసలకు గురిచేసిన వ్యక్తీ ఎవరో అందరికి తెలుసు పదేండ్లు అధికారంలో ఉండిమం ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేని అసమర్దులు మీరు ఈరోజు ఎం.ఎల్.ఏ గురించి మాట్లడుతురా పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అది మింగుడు పడని బిఆర్ఎస్ నాయకులు నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు పురెల్ల రవి, తేళ్ళ సుగుణ, తేళ్ళ కిశోర్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

### గోల్డ్ బాండ్స్ ఇన్వెస్టర్లకు జాక్‌పాట్..

## వారికి మూడింతల లాభం



ముందుచూపుతో ఎనిమిదేళ్ల క్రితం సావరిన్ గోల్డ్ బాండ్లను కొనుగోలు చేసినవారికి జాక్‌పాట్. 2016-17 సిరీస్ బాండ్లకు సంబంధించిన రిడెంప్షన్ తేదీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. మార్చి 17ను మెచ్యూర్ తేదీగా నిర్ణయించింది. దీంతో అప్పట్లో పెట్టుబడులు చేసిన వారు దాదాపు మూడింతలు లాభం పొందనున్నారు. దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015 నవంబర్‌లో ఆర్‌బీఐ ఈ పథకం తీసుకొచ్చింది. వీటి కాలపరిమితి 8 ఏళ్లు. 2017లో మార్చిలో జారీ చేసిన నాలుగో విడత బాండ్లకు మెచ్యూరిటీ ధరను తాజాగా ఆర్‌బీఐ ప్రకటించింది. అప్పట్లో గ్రాము రూ.2,943 చొప్పున బాండ్లు జారీ చేయగా.. తాజా ధరను రూ.8624గా పేర్కొంది. అంటే అప్పట్లో లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు దాదాపు రూ.3 లక్షలు లభిస్తుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. ఏటా 2.50 శాతం నామమాత్ర వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బీఐ చెల్లిస్తుంది. గ్రాము ధర నిర్ణయించేందుకు రిడెంప్షన్‌కు ముందు వారం 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరను పరిగణనలోకి తీసుకుంటారు. అలా గ్రాము ధరను రూ.8,624గా నిర్ణయించారు. దీంతో పాటు 2019-20 సిరీస్ %×ు%కు సంబంధించిన ప్రీ మెచ్యూర్ రిడెంప్షన్ విండోను కూడా మార్చి 17గా ఆర్‌బీఐ నిర్ణయించింది. దీనికి గానూ గ్రాము ధరను రూ.8,634గా నిర్ణయించారు. ఇందుకు రిడెంప్షన్‌కు ముందు వారం చివరి మూడు పనిదినాలను పరిగణనలోకి (మార్చి 11, 12, 13 తేదీలు) తీసుకుంటారు. అంతర్జాతీయంగా ఔన్సు 3 వేల డాలర్లు, దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్ఠాలకు చేరిన వేళ సావరిన్ గోల్డ్ బాండ్లు రిడెంప్షన్‌కు రావడంతో నిజంగా మదుపర్లకు జాక్‌పాట్ అనే చెప్పాలి. 2015-16 బడ్జెట్‌లో తీసుకొచ్చిన ఈ పథకం కింద కేంద్రం తరఫున ఆర్‌బీఐ ఈ బాండ్లను జారీ చేస్తుంది. అయితే, చివరి సారిగా 2024 ఫిబ్రవరి 12-16 మధ్య సబ్‌స్క్రిప్షన్‌కు అనుమతిచ్చారు. ఆ తర్వాత ఈ బాండ్లను జారీ చేయలేదు. ఖజానాకు భారం కావడంతో మున్ముందు ఈ బాండ్ల జారీ ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## బహుజన రాజ్యాధికార పితామహుడు శ్రీ కాన్షిరామ్

**డా.అలువాల సంజీవయ్య**

**బి.యస్.ఫ్ ఆధ్వర్యంలో కాన్షిరాం 91వ జయంతి**




హనుమకొండ, మార్చి 15 (తీన్మార్ న్యూస్): బహుజన రాజ్యాధికార పితామహుడు, బహుజనుల ఆశా కిరణం మాన్యశ్రీ కాన్సిరాం అని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం హెడ్ డా. అలువాల సంజీవయ్య అన్నారు. బహుజన విద్యార్థి సంఘం (బి.యస్.ఫ్) ఆధ్వర్యంలో హన్మకొండ లోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్.ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల జువాలజీ విభాగం హెడ్ డా.అలువాల సంజీవయ్య హాజరై ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 100 కు 80 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల హక్కుల కోసం వారి రాజ్యాధికారం కోసం తన 31 యేటనే ఉద్యోగాన్ని వదులుకొని బహుజనులలో చైతన్యం తేవాడానికి రాజకీయాల్లోకి వచ్చి మొత్తం దేశంలో బహుజన రాజ్యాధికారం తీసుకురావడానికి కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సైకిలు యాత్ర చేసిన గొప్ప మహానియులు మాన్యశ్రీ కాన్సీరామ్ అని అన్నారు. విశిష్ట అతిథిలుగా హాజరైన రాజనీతి శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్లు డా.కవిత మరియు శ్రీదేవి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన పుస్తకం చదివి దానికి ప్రభావితమై దాంతో కులాన్ని నిర్మూలిద్దాం బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని చెప్పి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు మావి-సీట్లు మీవా ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు అని చెప్పేసి ప్రజల్లో చైతన్య నింపి భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యధికారాన్ని తీసుకువచ్చి ఒక మహిళను మాయావతి ని ముఖ్యమంత్రి చేసిన ఘనత మాన్యశ్రీ కాన్షిరామ్ దని అన్నారు. అంబేద్కర్ నిజమైన వారసుడు మాన్యశ్రీ కాన్షిరామ్ అని ఆయన ఆశయా సాధన కోసం విద్యార్థులు అందరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యధికారం తీసుకోవడమే లక్ష్యంగా విద్యార్థులు నిరుద్యోగులు అందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.రాజేందర్ బహుజన విద్యార్థి సంఘం హనుమకొండ జిల్లా నాయకులు వర్కాల ప్రసన్న కుమార్ పాదుగుల వివేక్ బాషాపక ఉమేష్ మహ్మద్ అలీం పాష విద్యార్థులు అనూష రమ్య దివ్య అంజలి మానస కార్తిక్ అభిరామ్ సంజయ్ అనిల్ కారుణ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ జయంతి కార్యక్రమానికి డి.యస్.ఏ విద్యార్థి సంఘం నాయకులు శివ మద్దతు తెలిపారు

## వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి మురళీధర్**



మహబూబాబాద్ జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నదున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు: వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు.

ప్రథమ చికిత్స:

వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

జాగ్రత్తలు:

వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

గమనిక:

ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగించడంపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగంపై కలెక్టర్ శనివారం అవగాహన కల్పించారు. గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ ఉపయోగించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా కుక్కర్ పై వంట చేసి ఏ విధంగా సులువుగా వంట చేసుకోవచ్చు గిరిజనులకు చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిజన మహిళలతో ముచ్చటించారు. ఎలక్ట్రికల్ కుక్కర్ ఉపయోగించి వంట ను సులభంగా తయారు చేయవచ్చని, మారుతున్న కాలానికి అనుగుణంగా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పూసుకుంట గిరిజన మహిళలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన మరియు ఓటరు జాబితా సంబంధిత ఫారాలు 6,7 మరియు 8 లపై రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ లు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితా పార్టీ జిల్లా ఇంచార్జ్ ధ్రువీకరణ చేసి అందించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో ఏదైనా సమస్యలు ఉంటే సూచించాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, తప్పుల సవరణ, ఓటర్ తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన అవసరమని ఆయన తెలిపారు. ఫామ్ 6 దరఖాస్తు ద్వారా నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫామ్ 7 ద్వారా తొలగింపు, అభ్యంతరాలు పై దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను బి ఎల్ వో లు విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేసిన తర్వాత మాత్రమే తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓట్ షిఫ్టింగ్ తదితర సేవలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఫామ్ 6,7 మరియు 8 లలో 19,514 దరఖాస్తులు రాగా అందులో 10944 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని,1,310 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని మరియు 7,260 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజకీయ పార్టీ నాయకులకు వచ్చే శనివారం బి ఎల్ ఓ యాప్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, నేషనల్ కాంగ్రెస్, బి ఆర్ యస్ , బిజెపి,సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**శివునిపల్లి వద్ద బహిరంగ సభ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ఈ నెల 16న (రేపు) రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జనగామ జిల్లా, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పర్యటనకు ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, హైదరాబాదు నుంచి టీఎస్ఎస్పీడీసీఎల్, సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సీఎంఓ భద్రతా బృందాలు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్ష్టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాళ్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విజయ డెయిరీ, ఉద్యాన వన శాఖ స్టాళ్లతో కలిపి మొత్తం ఆరు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు బస్సుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ పరిధిలో సైకాలజీ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**పీహెచ్‌డీ పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడగింపు**

**కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ వెల్లడి**

హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ సైకాలజీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ, ఎంఫిల్ ఇన్ రిహబిలిటేషన్ సైకాలజీ కోర్సుల మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్, పీఎస్వైడీ క్లినికల్ సైకాలజీ మొదటి సంవత్సరం రెగ్యులర్, ప్రొఫెషనల్ డిప్లమా ఇన్ క్లినికల్ సైకాలజీ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

### బీబీఏ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీబీఏ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీబీఏ (రెగ్యులర్) ఐదో సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించినట్లు గతంలో ప్రకటించామని గుర్తు చేశారు. పరీక్షలను అదే తేదీ నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే ఇతర తేదీలను మార్చినట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

### పీహెచ్‌డీ పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడగింపు

అన్ని ఫ్యాకల్టీల ప్రీ పీహెచ్‌డీ రెగ్యులర్, బ్యాక్ లాగ్, వన్ టైం ఛాన్స్ పరీక్షా ఫీజును ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

### బీఈడీ పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నవంబర్‌లో జరిగిన బీఈడీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

### అనవసరంగా అర్ధాంతరంగా వ్యవహరించడం సబబు కాదు



హైదరాబాద్, మార్చి 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్ధాంతరంగా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసుకోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు, అని కొండా సురేఖ అన్నారు. సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదు. అని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు, అని కొండా సురేఖ హెచ్చరించారు. ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి. అని ఆమె అన్నారు

# జిల్లాలోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమం





వరంగల్ జిల్లా, మార్చి 15 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న 6 నుండి 9 తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో ఈ నెల 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది. ఇదివరకే వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో విద్యానభ్యసిస్తున్న 6 నుండి12 వ తరగతి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు ప్రతి శనివారం నాలుగు వారాల పాటు స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి 10, 12 తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు ప్రోత్సహిస్తూ వారికి ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోనే విధంగా ఈ కార్యక్రమం ద్వారా వివరించి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## తమిళ సినిమాల డబ్బింగ్‌పై పవన్ వ్యాఖ్యలు

### స్పందించిన డీఎంకే



**చెన్నై :** త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వం మధ్య పెనువివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. దీనిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ డీఎంకే తీరును ఆక్షేపించారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నప్పుడు.. తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలకు డీఎంకే అధికార ప్రతినిధి డాక్టర్ సయీద్ హాఫీజుల్లా స్పందిస్తూ పవన్ విమర్శలను తోసిపుచ్చారు. భాషా విధానంపై తమిళనాడు వైఖరిని ఆయన తప్పుగా అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. "వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలు నేర్చుకోవడాన్ని మేం ఎన్నడూ అడ్డుకోలేదు. ఆసక్తి ఉన్నవారు నేర్చుకోవడం కోసం ఇప్పటికే మా రాష్ట్రంలో హిందీ ప్రచార సభలను నిర్వహిస్తున్నాం. కానీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో మా రాష్ట్ర ప్రజలపై బలవంతంగా హిందీ భాషను రుద్దుతోంది. దీన్ని మేం వ్యతిరేకిస్తున్నాం" అని డీఎంకే ప్రతినిధి వెల్లడించారు. ఈ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత టీకేఎస్ ఎళన్‌గోవన్ మాట్లాడుతూ.. "1938 నుంచే తమిళులపై హిందీ భాష బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ద్విభాషా విధానాన్నే అమలుచేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించుకున్నాం. విద్యా నిపుణుల సలహాలు, సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం. అంతేగానీ.. సినీనటులు, రాజకీయ నాయకుల అభిప్రాయాలతో ఏకీభవించాల్సిన అవసరం లేదు. 1968లో ఆ బిల్లు పాస్ అయినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరు. తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ఉండొచ్చు" అని విమర్శించారు. మరోవైపు భాజపా నేతలు పవన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో పవన్ మాట్లాడుతూ.. త్రిభాషా వాదన సరికాదని, భారతదేశానికి బహుభాషలే కావాలని స్పష్టంచేశారు. "దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. అలాంటప్పుడు తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ చేయొద్దు. మీకు డబ్బులేమో ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల నుంచి కావాలా? హిందీ మాత్రం వద్దా? ఇదేం న్యాయం? లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గిపోతుందంటూ ప్రకటనలు చేస్తున్నవారు.. నిజంగా అవి తగ్గుతాయో లేదో చర్చకు పెట్టాలి. అంతే తప్ప రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా?' అంటూ పవన్ నిలదీశారు.

## వాటర్ బెడ్‌పై 10 రోజులు రెస్ట్.. వేతనం రూ.4.7 లక్షలు



ఏ పనీ చేయకుండా ఒక పది రోజుల పాటు బెడ్ మీద విశ్రాంతి తీసుకున్న వ్యక్తులు రూ.4.7 లక్షలు సంపాదించేస్తున్నారు. ఫుడ్ కూడా నోటి దగ్గరకే వస్తుంది. ఫోన్ వాడుకోవచ్చు.. ఇష్టమైన వాళ్లతో మాట్లాడుకోవచ్చు. ఇన్ని సౌకర్యాలు కల్పిస్తోన్న వేతనంతో కూడిన బెడ్ రెస్ట్ వెనక అసలు ఉద్దేశం ఏంటంటే..? ఇదంతా ఒక ప్రయోగం. ఫ్రాన్స్‌లోని మెడెస్ స్పేస్ క్లినిక్‌లో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ దీనిని నిర్వహిస్తోంది. అంతరిక్షయానంలో మానవ శరీరంపై ఉండే ప్రభావాలను అంచనా వేయడానికి దీనిని చేస్తున్నారు. ఈ వాటర్ బెడ్‌కు సంబంధించిన చివరి ప్రయోగం ప్రారంభమైందని ఈఎస్ఏ ఇటీవల వెల్లడించింది. దానిలోభాగంగా కొందరు వాలంటీర్లను ఎంపికచేశారు. ఎటువంటి అలర్జీలు, ఆహారం విషయంలో పరిమితులు లేని మగవారిని మాత్రమే ఎంచుకున్నారు. "ఈ ప్రయోగం నిమిత్తం బాత్‌టబ్‌ల మాదిరిగా ఉన్న కంటైనర్లలో పదిమంది వాలంటీర్లను పడుకోబెట్టారు. ఆ బాత్‌టబ్స్‌ను వాటర్‌ప్రూఫ్ ఫ్యాబ్రిక్‌తో కవర్ చేశారు. దాంతో వారు నీటిలో తేలియాడుతున్నట్టుగానే ఉంటారు. కానీ వారికి ఎలాంటి తడి అంటదు. వారి తల, చేతులు మాత్రమే పైకి ఉంటాయి. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు తేలియాడినట్టుగానే దాదాపు వీరికి కూడా అదే అనుభూతి కలుగుతుంది" అని ఈఎస్ఏ వెల్లడించింది. బాత్రూమ్‌కు వెళ్లాలంటే.. కంటైనర్లలో ఉన్న మాదిరిగానే వారి పొజిషన్ మార్చకుండా ట్రాలీల్లో తరలిస్తారు. తినేటప్పుడు మాత్రం మెడ దగ్గర ఒక దిండు, ఒక తేలియాడే బోర్డుపై ఆహారాన్ని వారి ముందు ఉంచుతారు. వారు ఎక్కడికీ వెళ్లే పరిస్థితి ఉండదు కాబట్టి ఫోన్‌లో తమ వారితో మాట్లాడుకోవడానికి మాత్రం అనుమతి ఉంటుంది. ఇక ఈ పది రోజుల ప్రక్రియ తర్వాత.. మరో ఐదు రోజుల పాటు వారినుంచి ప్రయోగ వివరాలు తీసుకుంటారు. వారి శారీరక పరిస్థితి ఎలా ఉందో తెలుసుకుంటారు. ఈ మొత్తం ప్రక్రియ కోసం ఐదువేల యూరోలు (రూ.4.72 లక్షలు) చెల్లిస్తున్నారు.

## మతోన్మాదంతో మాట్లాడితే అబద్ధాలు నిజాలైపోవు

### పాక్‌ను ఎండగట్టిన భారత్



**యునైటెడ్ నేషన్స్:** అంతర్జాతీయ వేదికగా భారత్‌పై నిందలేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. సంబంధం లేని అంశాల్లోకి జమ్మూకశ్మీర్ ప్రస్తావనను తీసుకొచ్చిన దాయాదికి న్యూదిల్లీ గట్టిగా బదులిచ్చింది. ఆ దేశానిది మతోన్మాద మనస్తత్వం అని దుయ్యబట్టింది. ఇలాంటి వ్యాఖ్యలతో అబద్ధాలను నిజం చేయలేరని, సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించు కోలేరని చురకలంటించింది. అంతర్జా తీయ ఇస్లామోఫోబియా నిర్మూలన దినం సందర్భంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఓ సమావేశం నిర్వ హించారు. ఇందులో పాకిస్థాన్ ప్రతినిధి, ఆ దేశ విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి తెహ్మినా జంజువా మాట్లాడుతూ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లా డుతూ పాక్ తీరును ఎండగట్టారు. "అలవాటు మాదిరిగానే భారత కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌పై పాక్ ప్రతినిధి అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. ఇలా పదే పదే అవాస్తవాలు చెప్పినంత మాత్రాన.. వారి వాదన నిజమైపోదు. ఈ వ్యాఖ్యలతో వారు చేస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. ఆ దేశ మతోన్మాద మనస్తత్వం ఏంటో అందరికీ తెలుసు. ఇలాంటి కుటిల ప్రయత్నాలు జమ్మూకశ్మీర్ వాస్తవ అంశాలను ఎన్నటికీ మార్చలేవు. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే" అని హరీశ్ స్పష్టంచేశారు. భారత్ వైవిధ్యత, బహుళత్వాన్ని గౌరవిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో మత వివక్ష ఎక్కడున్నా న్యూదిల్లీ తన వాదనను వినిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇటీవల కూడా భారత్‌పై పాక్ నోరుపారేసుకున్న సంగతి తెలిసిందే. బలూచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై ఆ దేశ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్‌ఖత్ అలీఖాన్ మాట్లాడుతూ.. న్యూదిల్లీపై నిందలు వేశారు. దీనిపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. ఉగ్రవాదానికి మూలం ఎక్కడుందో యావత్ ప్రపంచానికి తెలుసని దాయాదిని దుయ్యబట్టింది. అంతర్గత సమస్యలు, వైఫల్యాలకు ఇతరులను నిందించేబదులు పాకిస్థాన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికింది.

## అమెరికాలో మోడీకి గుంతలు కనిపించకూడదనుకున్నా

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి అనూహ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. తనతో భేటీ అయ్యేందుకు అమెరికాకు వచ్చిన భారత ప్రధాని మోడీ, ఇతర ప్రపంచ నేతలకు టెంట్లు, గ్రాఫిటీ (రాతలు), గుంతలు కనిపించకూడదనుకొన్నామన్నారు. ఇందులోభాగంగా రాజధాని వాషింగ్టన్ డీసీని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. "మేం మా నగరాన్ని శుభ్రం చేస్తున్నాం. నేరాలు లేకుండా చూసుకుంటాం. ఇక్కడ రాసే రాతలను చెరిపేస్తాం. ఇప్పటికే గుడారాలను తొలగిస్తున్నాం. దీనిపై అధికారులతో కలిసి పని చేస్తున్నాం. ఈ విషయంలో వాషింగ్టన్ డీసీ మేయర్ మెరుగైన పనితీరు చూపించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్ ఎదురుగా చాలా టెంట్లు ఉన్నాయని మేం చెప్పగానే వాటిని తొలగించారు. ప్రపంచం మొత్తం చర్చించుకునేలాంటి రాజధానిని మేం కోరుకుంటున్నాం" అని ట్రంప్ వెల్లడించారు. "భారత ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడు, యూకే ప్రధాని వీరంతా ఇటీవల అమెరికాకు వచ్చారు. వారు వచ్చినప్పుడు టెంట్లు, గ్రాఫిటీ, విరిగిన బారికేడ్లు, రోడ్లపై గుంతలు ఉండకూడదనుకున్నాను. అలాగే అవి లేకుండా సుందరంగా మార్చగలిగాం. వాషింగ్టన్ డీసీని నేర రహిత రాజధానిగా మార్చనున్నాం. ప్రజలు ఎవరైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు ఎలాంటి నేరాల బారినపడకుండా చూసుకుంటాం. ఎప్పుడూ లేనంత శుభ్రంగా, మెరుగ్గా, సురక్షితంగా తీర్చిదిద్దుతాం. పూర్తిస్థాయిలో అలా మార్చేందుకు మాకు ఎక్కువ సమయమేమీ పట్టదు" అని అన్నారు. ఫిబ్రవరిలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ట్రంప్-మోడీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఆయన రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన వారాల వ్యవధిలోనే పలు దేశాల నాయకులతో సమావేశమయ్యారు. ఇజ్రాయెల్, జపాన్ ప్రధానులు, జోర్డాన్ రాజుతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు దిశగా ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో పలువురు అధినేతలు రానున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది.

## ట్రంప్ మరో దూకుడు నిర్ణయం

### 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్..?



**వాషింగ్టన్:** ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారట. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అఫ్గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారట. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

## బంగారం బిస్కెట్లు ఇస్తానని డబ్బు వసూలు.. ఆపై అదృశ్యం?



**పిడుగురాళ్ల :** తక్కువ ధరకే బంగారం బిస్కెట్లు ఇస్తానని డబ్బు వసూలు చేసిన ఓ వ్యాపారి కనిపించకుండా పోవడంతో డబ్బు ఇచ్చిన వారిలో ఆందోళన నెలకొంది. పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన ఓ వ్యాపారి మిర్చి ఎగుమతి, బంగారం దిగుమతి వ్యాపారం చేస్తున్నా అని చెప్పి స్థానికుల నుంచి భారీగా డబ్బు వసూలు చేశాడు. మొదట్లో కొందరికి 100 గ్రాముల బంగారం బిస్కెట్లను మార్కెట్ ధర కంటే చాలా తక్కువకు ఇచ్చాడు. పట్టణంలోని ఆలయాలకు దానధర్మాలు చేశాడు. తరచూ ఖరీదైన పార్టీలూ ఇచ్చేవాడు. దీంతో స్థానికులు ఆయన్ను నమ్మారు. బంగారం బిస్కెట్ల కోసం ఆయనకు డబ్బు ఇచ్చారు. ఇలా దాచేపల్లి, కారంపూడి, సత్తెనపల్లి, నరసరావుపేటకు చెందిన వారూ నగదు ఇచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే.. మార్చి మొదటి వారం నుంచి ఆ వ్యాపారి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. అత్యాశకు పోయి డబ్బు ఇచ్చిన వారు బయటికి చెప్పుకోలేకపోతున్నారు. ఇదిలా ఉండగా.. సదరు వ్యాపారి కొందరికి పంపిన సందేశాల్లో 'నాకు రావాల్సిన డబ్బులు ఆగిపోయాయి. 2, 3 నెలల్లో వస్తాయి. రాగానే వచ్చి అందరికీ ఇస్తా' అని పేర్కొన్నట్లు తెలిసింది. వ్యాపారి రూ.కోట్లల్లో డబ్బు వసూలు చేసినట్లు సమాచారం.

## 214 మంది పాక్ సైనికులను హతమార్చాం

### బలూచ్ తిరుగుబాటుదారులు



పాకిస్థాన్‌లోని వేర్పాటువాద బలూచ్ మిలిటెంట్లు మంగళవారం ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. తమ రాజకీయ ఖైదీలను విడుదల చేసేందుకు పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇచ్చిన సమయం ముగియడంతో తమ చెరలో ఉన్న 214 మంది పాక్ సైన్యాన్ని చంపేసామని పేర్కొంది. ఆపరేషన్ ముగిసిందంటూ ఇస్లామాబాద్ ప్రభుత్వం చేసిన ప్రకటనను కూడా ఖండించింది. 'మా రాజకీయ ఖైదీల విడుదలకు పాకిస్థాన్ సైన్యానికి 48 గంటల సమయం ఇచ్చాం. మా చెరలో బందీలుగా ఉన్న వారిని రక్షించుకునేందుకు సైన్యానికి మేము ఇచ్చిన చివరి అవకాశం. కానీ, పాక్ తన మొండితనాన్ని, సైనిక దురహంకారాన్ని ప్రదర్శించింది. ఫలితంగా శత్రు సైన్యానికి చెందిన 214 మందిని మేం హతమార్చాం. బీఎల్ఏ ఎప్పుడూ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే వ్యవహరిస్తుంది. అయితే ఇస్లామాబాద్ సైన్యం తమ సిబ్బందిని కాపాడుకునేందుకు బదులుగా మాతో పోరాడాలని ప్రయత్నించింది. ఫలితంగా బందీలను కోల్పోయింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ బోగీల్లోని బందీలను రక్షించేందుకు పాకిస్థాన్‌లోని ఎస్ఎస్‌జీ కమాండోలు రాగానే మా యోధులు వారిని చుట్టిముట్టి భీకర దాడి చేశారు. గంటల పాటు సాగిన ఈ దాడుల్లో పలువురు బందీలను ఉరితీయగా.. ఎస్ఎస్‌జీ కమాండోలు భారీ ప్రాణనష్టాన్ని చవిచూశారు. మా వాళ్లు చివరి బుల్లెట్ వరకు పోరాడారు. చనిపోయిన తిరుగుబాటుదారుల మృతదేహాలను చూపించి విజయం సాధించామని ఇస్లామాబాద్ ప్రభుత్వం వాస్తవాలను కూడా కప్పిపుచ్చుతోంది. సైన్యం, ఇంటెలిజెన్స్ బృందం ఉన్నప్పటికీ బందీలను రక్షించుకోవడంలో శత్రు సైన్యం విఫలమైంది. యుద్ధ సూత్రాలకు కట్టుబడి మేం విడుదల చేసిన వారిని కాపాడినట్లు ప్రకటించుకుంటుంది. ఈ యుద్ధం ఇంకా ముగియలేదు. బలూచ్ యోధు లు వివిధ ప్రాంతాల్లో మొరుపుదాడులతో ఆక్రమిత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ ఆపరేషన్‌లో బలూచ్ విజ యం సాధించింది' అని మిలిటెంట్ సంస్థ పేర్కొంది. ఇక, హైజాక్ సమయంలో మరణించిన బీఎల్ఏలకు మిలిటెంట్ సంస్థ నివాళులర్పించింది. పాక్‌లోని క్వెట్టా నుంచి పెషావర్‌కు 440 మంది ప్రయాణికులతో వెళున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలూచ్ వేర్పాటువాదులు హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది బందీలు మరణించగా.. దాదాపు 33 మంది వేర్పాటువాదులను మట్టుబెట్టి మిగతా ప్రయాణికు లు అందరినీ సురక్షితంగా విడిపించామని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది. బలూచ్ మిలిటెంట్లు చంపిన 26 మంది బందీ ల్లో 18 మంది సైనికులని పాక్ ఆర్మీ కూడా పేర్కొంది. ఇక, ఈ ఆపరేషన్ ముగిసినట్లు ప్రకటన విడుదల చేసింది. అయితే, బలూచ్ మిలిటెంట్లు ఇందుకు విరుద్ధంగా పేర్కొనడం గమనార్హం.

## దక్షిణాఫ్రికా రాయబారిపై అమెరికా బహిష్కరణ వేటు



**యూఎస్ :** దేశీయంగా ఉద్యోగాల కోత, విదేశాలపై సుంకాల విధింపుతో దూకుడుగా వ్యవహరిస్తోన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. తాజాగా వివిధ దేశాలకు చెందిన రాయబారులపైనా బహిష్కరణ వేటు వేస్తున్నారు. యూఎస్‌లోని దక్షిణాఫ్రికాకు చెందిన రాయబారి ఇబ్రహీం రసూల్‌పై వేటు వేశారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'దక్షిణాఫ్రికా రాయబారి ఇబ్రహీం రసూల్ ఈ గొప్ప దేశంలో ఉండేందుకు ఆహ్వానించదగిన వ్యక్తి కాదు. అధ్యక్షుడు ట్రంప్‌ను ద్వేషించే వ్యక్తి. ఆయన ఒక జాతి విద్వేష రాజకీయ నాయకుడు. దీనిపై ఆయనతో చర్చించాల్సింది ఏమీ లేదు' అని రూబియో పేర్కొన్నారు. రసూల్ ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొని ట్రంప్ పరిపాలనకు వ్యతిరేకంగా విమర్శలు చేశారు. దీని కారణంగానే బహిష్కరిస్తున్నట్లు రూబియో సూత్రప్రాయంగా పేర్కొన్నారు. ఇక, ఈ బహిష్కరణపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇబ్రహీం రసూల్ 2010 నుంచి 2015 వరకు అమెరికాలో దక్షిణాఫ్రికా రాయబారిగా పనిచేశారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరిలో తిరిగి ఆ పదవిని చేపట్టారు. ఇదిలాఉండగా.. తుర్క్‌మెనిస్థాన్‌లో పాకిస్థాన్ రాయబారిగా వ్యవహరిస్తున్న ఎసాన్‌కు యూఎస్‌లోకి అనుమతి నిరాకరించి.. వెనక్కి పంపినట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఎసాన్ లాస్ ఏంజెలెస్‌కు వెళ్తుండగా వీసాలో 'వివాదాస్పద ప్రస్తావనలు'ను యూఎస్ ఇమిగ్రేషన్ వ్యవస్థ గుర్తించడంతో ఆయనను బహిష్కరించినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని లాస్ ఏంజెలెస్‌లోని తన కాన్సులేట్‌ను ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఎసాన్‌ను ఇస్లామాబాద్‌కు పిలిపించే అవకాశం ఉందన్నారు.




## అమెరికా టెస్లా షోరూంలో కాల్పులు

ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లాకు చెందిన షోరూంపై కాల్పులు జరిగాయి. అమెరికాలోని ఒరెగాన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. దుండగులు దాదాపు 12 సార్లు గన్ పేల్చి అలజడి సృష్టించారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని స్థానిక పోలీసులు తెలిపారు. షోరూం కిటికీలు ధ్వంసమయ్యాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వంలో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. మార్చి 6న కూడా ఇదే ప్రాంతంలో ఈ తరహా ఘటన జరిగింది. అలాగే సియాటెల్‌లోని ఒక డీలర్‌షిప్‌లోని ఆరు టెస్లా కార్లపై అభ్యంతరకర పదజాలంతో స్ప్రే పెయింట్ చేశారు. ఈ ఘటనలపై స్థానిక పోలీసులు ఎఫ్‌బీఐ, ఇతర విభాగాలతో కలిసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో టెస్లా లక్ష్యంగా నిరసనలు జరుగుతున్నాయి. అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా రూపొందించిన 'డోజ్' ప్రాజెక్టు సారథిగా వ్యవహరిస్తోన్న మస్క్.. ఫెడరల్ ఉద్యోగుల సంఖ్యపై కత్తెర వేస్తున్నారు. దాంతోపాటు మస్క్ రాజకీయంగా జోక్యం చేసుకోవడం ఈ ఆందోళనకు కారణంగా కనిపిస్తున్నాయి.



## కాల్పుల విరమణ ఒప్పందంపై పుతిన్ ఆటలు సాగనివ్వం : బ్రిటన్ ప్రధాని

అమెరికా ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణకు ఉక్రెయిన్ అంగీకరించగా.. రష్యా సూత్రప్రాయంగా ఒప్పుకుంటున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని సీరియస్‌గా తీసుకోవట్లేదని ఆరోపించారు. 'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన కాల్పుల విరమణ ఒప్పందంతో పుతిన్ ఆటలు ఆడటానికి ఒప్పుకోం. ఈ కాల్పుల విరమణ ప్రతిపాదనను ఆయన సీరియస్‌గా తీసుకోవడం లేదు. దీన్ని ఆలస్యం చేయాలని చూస్తున్నారు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కుదిర్చేందుకు అమెరికా ప్రయత్నిస్తుంటే పుతిన్ దాన్ని పట్టించుకోవడం లేదు. దీన్ని సహించేది లేదు' అని స్టార్మర్ పేర్కొన్నారు. ఐరోపా, నాటో దేశాలు సైతం దీనికే కట్టుబడి ఉంటాయని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక, అగ్రరాజ్యం ప్రతిపాదనను రష్యా తప్పనిసరిగా ఒప్పుకోవాల్సిందేనని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, స్టార్మర్‌లతో దీనిపై చర్చించినట్లు తెలిపారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలను ఆపేందుకు ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై సౌదీ అరేబియాలోని జెడ్డాలో ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ ఆధ్వర్యంలో అమెరికా మంత్రులు, అధికారుల బృందం, ఉక్రెయిన్ ప్రతినిధుల బృందం మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో 30 రోజుల సాధారణ కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా ప్రతిపాదించగా.. అందుకు కీవ్ అంగీకారం తెలిపింది. ఇక, పుతిన్ సైతం సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఇంకా కసరత్తు జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్‌ను అమెరికా ఒప్పించినట్లు కనిపిస్తున్నా.. యుద్ధక్షేత్రంలో పరిస్థితిని అంచనా వేసుకొనే కీవ్ దీనికి అంగీకరించిందని ఆయన పేర్కొనడం గమనార్హం. ఈసందర్భంగా ట్రంప్‌నకు పుతిన్ ధన్యవాదాలు తెలిపారు. భారత్, చైనా, దక్షిణాఫ్రికా నేతలకూ కృతజ్ఞతలు చెప్పారు. ఈ ప్రకటనపై ట్రంప్ సంతృప్తి వ్యక్తంచేశారు.

# ఈసారి మరింత బలంగా టైటాన్స్

## మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేసిన గుజరాత్

ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్ లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్, ఇటు బంతితో కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్ లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి, మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్ పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. గతేడాది మెగావేలం సందర్భంగా కొంతమంది కీలక ప్లేయర్లను వదిలేయక తప్పలేదు. డేవిడ్ మిల్లర్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ లాంటి వాళ్లను రిలీజ్ చేసి, వేలంలో జోస్ బట్లర్, కగిసో రబాడ, గ్లెన్ ఫిలిప్స్ లతో పాటు కొంతమందిని కొనుగోలు చేసింది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్ లతో పటిష్టంగానే ఉంది. ఆల్ రౌండర్ గా రషీద్,వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్ లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది.




వేలానిక ముందు మిల్లర్ ను రిలీజ్ చేసి టైటాన్స్ తప్పు చేసిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిడిలార్డర్లో తను వేగంగా పరుగులు సాధించి, ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగల సామర్థ్యం అతని సొంతం. అలాంటి ప్లేయర్ ప్రస్తుతం జట్టులో లేడు. అయినప్పటికీ టాపార్డర్ లో మాత్రం బట్లర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లతో ప్రమాదకరంగా ఉంది. అతను స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ప్రత్యర్థులకు గడ్డు కాలమే. ఏదేమైనా మరోసారి ఈ సీజన్ లో టాప్-2లో ఉండాలని ఆ జట్టు టార్గెట్ పెట్టుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**గుజరాత్ టైటాన్స్ పూర్తి స్క్వాడ్:**

శుభ్మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, గ్లెన్ ఫిలిప్స్, షారుక్ ఖాన్, రాహుల్ తేవాటియా, నిషాంత్ సింధు, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్, మహిపాల్ లోమ్రోర్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, అర్షద్ ఖాన్, జయంత్ యాదవ్, కరీం జనత్, వాషింగ్టన్ సుందర్, కుమార్ కుషాగ్ర, అనుజ్ రావత్, జోస్ బట్లర్, గెరాల్డ్ కోయెట్జీ, మనవ్ సుథార్, గుర్నూర్ బ్రార్, ఇషాంత్ శర్మ, కగిసో రబాడ, ఖేజ్రోలియా, ప్రసిద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్.

## ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలం

### క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టిన లక్ష్య సేన్

భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడించి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 10-21, 16-21 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు. ఫెంగ్‌పై గెలుపోటముల్లో 7-3తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్‌ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 10-8తో లీడింగ్‌లో నిలిచాడు. అయితే 14-14తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 14-21, 10-21 తేడాతో రెండో సీడ్ షెంగ్సూ, టాన్ నింగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 21-19, 13-21, 13-21తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.

## ఇంగ్లాండ్ సిరీస్‌లో రోహిత్ కెప్టెన్ గా కొనసాగేనా?



ఇటీవల రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు భారత జట్టు జూన్‌లో మైదానంలోకి అడుగుపెడుతుంది. అది ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే రోహిత్ శర్మ ఈ పర్యటనలో టీం ఇండియా తరఫున ఆడతాడా.. ఆ సమయంలో అతడు కెప్టెన్ గా వ్యవహరిస్తాడా లేదా ? అతని కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది కాబట్టి ఈ ప్రశ్నలన్నీ తలెత్తుతున్నాయి. ఈ పర్యటన సందర్భంగా రోహిత్ టెస్ట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇటీల తన రిటైర్మెంట్ వార్తలను తిరస్కరించారు. ఇప్పుడు అతని కెప్టెన్సీ గురించి కూడా ఒక కీలక అప్ డేట్ వచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ కెరీర్‌లో ఒక పెద్ద మలుపు తిరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. రోహిత్ శర్మ మరో పెద్ద పర్యటనకు జట్టును కెప్టెన్‌గా నియమించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి, దాని సెలక్షన్ ప్యానెల్ సపోర్ట్ దక్కించుకున్నాడు. దీని అర్థం ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం వల్ల రోహిత్ టెస్ట్ కెరీర్ కొనసాగుతుందని అర్థం అవుతుంది. 2024-25 ఆస్ట్రేలియా పర్యటనలో టీం ఇండియా 3-1 తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమయంలో రోహిత్ ప్రదర్శన పై విమర్శలు వచ్చాయి. రోహిత్ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడంతో ఈ సిరీస్ ముగిసిన వెంటనే అతను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతాడని అభిమానుల్లో పుకార్లు వ్యాపించడం ప్రారంభించాయి. కొంతమంది సీనియర్లు కూడా రోహిత్ టెస్ట్ ఫార్మాట్‌ను విడిచిపెట్టాలని భావించారు. కానీ రోహిత్ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ ఒక పెద్ద ప్రకటన ఇచ్చాడు. సిడ్నీ టెస్ట్ రెండో రోజు లంచ్ సమయంలో స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మ మాట్లాడుతూ, 'ఇప్పుడు పరుగులు రావడం లేదు, కానీ 5 నెలల తర్వాత కూడా అవి రావని హామీ లేదు. నేను కష్టపడి పనిచేస్తాను. కానీ ఈ నిర్ణయం రిటైర్మెంట్ గురించి కాదు. బయట ల్యాప్‌టాప్, పెన్ను, కాగితం పట్టుకుని కూర్చున్న వ్యక్తులు రిటైర్మెంట్ ఎప్పుడు వస్తుందో, నేను ఏ నిర్ణయాలు తీసుకుంటారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సిరీస్‌లోని 3 మ్యాచ్‌లలో రోహిత్ 3, 6, 10, 2, 9 పరుగులు చేశాడు. అంటే భారత కెప్టెన్ 5 ఇన్నింగ్స్‌లలో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ సిరీస్‌లో బిసిసిఐ కొత్త కెప్టెన్‌తో వెళ్లవచ్చని ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుతానికి అది జరిగేలా కనిపించడం లేదు.

## ధోనీ కెప్టెన్సీ అద్భుతం..

### ధోనీది మాస్టర్ మైండ్స్

### వెంకటేశ్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్లో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకరు కోల్ కతా నైట్ రైడర్స్ కి చెందిన వెంకటేశ్ అయ్యర్.. గతేడాది ఐపీఎల్ టైటిల్ సాధించడంలో తను కీలకపాత్ర పోషించాడు. బ్యాట్ తో మెరుపులు మెరిపించడంతోపాటు, బౌలింగ్ లోనూ ఒక చేయి వేయగల సిసలైన ఆల్ రౌండర్ తను. అందుకే రూ.23.75 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి కేకేఆర్ అతడిని కొనుగోలు చేసింది. రిషభ్ పంత్ (రూ.27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ.26.75 కోట్లు) తర్వాత అత్యంత ఖరీదైన ప్లేయర్ గా తను నిలిచాడు. ప్రజెంట్ కేకేఆర్ కెప్టెన్ గా వెటరన్ అజింక్య రహానేను ప్రకటించినా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంకటేశ్ ను వైస్ కెప్టెన్ గా నియమించారు. ఇక గతంలో కెప్టెన్సీకి సంబంధించి చెన్నై సూపర్ కింగ్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ఎధోనీ నుంచి 2023లో తను నేర్చుకున్న విషయాన్ని వెంకటేశ్ పంచుకున్నాడు. చెన్నైతో మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఒక ఫీల్డర్ స్థానాన్ని మార్చి తనను ఔట్ చేసినట్లు వెంకటేశ్ తెలిపాడు. నిజానికి ఆ మ్యాచ్ లో 4 బంతుల్లో 9 పరుగులు చేసిన తను.. దీపక్ చాహర్ బౌలింగ్ తో తర్వాతి బంతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. అయితే ఇంతలో డీప్ స్క్వేర్ లెగ్ లో ఉన్న ప్లేయర్ ను మార్చి, అతడి స్థానాన్ని షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా పెట్టాడని పేర్కొన్నాడు. అది కూడా కొంచెం ఎడంగా పెట్టినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ తర్వాతి బంతికే తను నేరుగా ఆ ఫీల్డర్ చేతిలోకి బంతిని కొట్టి ఔటైనట్లు పేర్కొన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీతో ఈ విషయంపై సంప్రదింపులు జరిపానని, ధోనీ చెప్పిన విషయం విని తను షాక్ కు గురైనట్లు తెలిపాడు. అప్పటికే తన బ్యాటింగ్ పై ఒక అంచనాకు వచ్చిన ఎంఎస్ ధోనీ.. ఫీల్డింగ్ లో మార్పులు చేసినట్లు మ్యాచ్ ముగిసిన అనంతరం తనతో చెప్పినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. తను బంతిని కొడుతున్న విధానం, యాంగిల్ ను చూసి, ఫీల్డర్ ను అక్కడ మోహరించినట్లు వెల్లడించాడు. అప్పటికే ఈ విషయాన్ని పదే పదే రీప్లేలో కెమెరాల్లో ప్రసారం అవుతుందని గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి బ్యాటర్ల బలానికి అనుగుణంగా ఫీల్డర్లను పెట్టి, ధోనీ పై చేయి సాధించినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. ఇక ఐపీఎల్ ఈనెల 22 నుంచి ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ గా కేకేఆర్ బరిలోకి దిగుతోంది. ఈడెన్ గార్డెన్స్ లో జరిగే ఈ మ్యాచ్ లో మూడుసార్లు ఫైనలిస్టు.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. తర్వాతి రోజు హైదరాబాద్ కు చెందిన ఫ్రాంచైజీ సన్ రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగనుంది. ఉప్పల్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తో సన్ రైజర్స్ తలపడనున్నారు. అలాగే అదే రోజు చెన్నై తో ముంబై ఇండియన్స్ అమీతుమీ తేల్చు కోనుంది.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్

### ఐపీఎల్‌లో బరిలో నితీశ్‌కుమార్ రెడ్డి

### నితీశ్?కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్

సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్ న్యూస్. యంగ్ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డి ఈ ఐపీఎల్‌లో బరిలో దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడ్డ నితీశ్ ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీ కోలుకుంటున్నాడు. తాజాగా అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. ఈ మేరకు బీసీసీఐ నుంచి నితీశ్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్టులను నితీశ్ దిగ్విజయంగా పూర్తి చేశాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. యో-యో టెస్టు కూడా పాస్ క్లియర్ చేశాడని సమాచారం. దీంతో ఐపీఎల్?లో ఆడేందుకు బీసీసీఐ నితీశ్?కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లు తెలిసింది. ఇక త్వరలోనే నితీశ్ సన్‌రైజర్స్ క్యాంప్‌లో కలవనున్నాడు. అయితే దీని గురించి ఇంకా అధికారిక పకటన రావాల్సి ఉంది. కాగా, 2025 ఐపీఎల్? కోసం నితీశ్?ను సన్‌రైజర్స్ రూ.6 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేసినా, గతేడాదే నితీశ్ వెలుగులోకి వచ్చాడు. 13 ఇన్నింగ్స్‌లో 303 పరుగులు బాది సత్తా చాటాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక బంతితోనూ రాణించి 3 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో సన్?రైజర్స్‌కు కీలక ప్లేయర్?గా మారిపోయాడు.

## సూర్యకుమార్‌కు ముంబయి జట్టు పగ్గాలు

### పాండ్య, బుమ్రా గైర్హాజరీతో నిర్ణయం



2025 ఐపీఎల్‌కు రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్‌కు తెర లేవనుంది. ఈ క్రమంలో ఈసారి ఏయే జట్టుకు ఎవరు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారో క్లారిటీ వచ్చేసింది. అయితే మోస్ట్ సక్సెస్‌ఫుల్ ముంబయి ఇండియన్స్ జట్టు కెప్టెన్సీలో మాత్రం మార్పు జరిగే ఛాన్స్ ఉంది! ఎందుకంటే ఈ ఎడిషన్‌లో ముంబయి మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టుకు రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్య కాకుండా స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఆ మ్యాచ్‌కు పాండ్య దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.2024 ఎడిషన్‌లో ముంబయి మూడుసార్లు స్లో ఓవర్ రేట్‌కు గురైంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం సింగిల్ సీజన్‌లో ఓ జట్టు మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు స్లో ఓవర్ రేట్‌కు గురైతే, ఆ టీమ్ కెప్టెన్‌కు రూ.30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్ నిషేధం పడుతుంది. ఈ క్రమంలో గత సీజన్ లీగ్ దశలోనే హార్దిక్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. అయితే ఆ సీజన్?లో ముంబయి క్వాలిఫైయర్‌కు అర్హత సాధించకపోవడం వల్ల, హార్దిక్‌పై సస్పెన్షన్ కొనసాగుతూ వచ్చింది. ఇలా ఐపీఎల్ నిబంధనలతో పాండ్యకు షాక్ తగిలినట్లైంది! దీంతో తాజా ఎడిషన్?లో తొలి మ్యాచ్?కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక వైస్‌కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా కూడా గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. దీంతో పాండ్య, బుమ్రా గైర్హాజరీలో సూర్య కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జట్టులో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నప్పటికీ, అకడు సారథ్యం బాధ్యతలు తీసుకోకపోవచ్చు. అందుకే మేనేజ్‌మెంట్ కూడా సూర్యకే తాత్కాలిక బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉంది. ఇక మిగిలిన సీజన్ మొత్తానికి హార్దిక్ మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

**ముంబయి జట్టు ఐపీఎల్ 2025 :**

రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, శ్రీజిత్, రాజ్ అంగద్ బావా, బెవాన్ జాకబ్స్, వెంకట పెన్మెట్సా, అర్జున్ తెందూల్కర్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూరు, ముజీబ్ అర్ రహ్మాన్



## అనన్య నాగళ్ల.. సడన్ గా ఇలా హీటెక్కిస్తే ఎలా?

తెలుగు ప్రేక్షకులకు మల్లేశం చిత్రంతో పరిచయమైన అనన్య నాగళ్ల, అప్పట్లో తన సహజమైన నటనతో మంచి పేరు తెచ్చుకుంది. ఓ గ్రామీణ యువతిగా కనిపించిన ఆమె, ఆ సినిమాతోనే నటిగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే అనన్య కెరీర్‌ను పరిశీలిస్తే, ఆమె ప్రయాణం కేవలం నటనతోనే కాకుండా గ్లామర్ వైపు కూడా యూ టర్న్ తీసుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వకీల్ సాబ్ వంటి సినిమాల్లో తన మృదువైన నటన చూపించినప్పటికీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో తన గ్లామరస్ లుక్స్‌తో మరో లెవల్ క్రేజ్ తెచ్చుకుంటోంది. ఇటీవల అనన్య నాగళ్ల ఫొటోషూట్స్ ట్రెండ్ అవుతున్నాయి. మరింత బోల్డ్ అవతారం ఎత్తిన అనన్య, తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసింది. ఆమె షేర్ చేసిన సారీ ఫొటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నాయి. పసుపు రంగు చీరలో, క్లోజ్-ఫిట్ బ్లౌజ్‌తో ఒంటిపై కాంతిని మెరిపిస్తూ ఆమె ఇచ్చిన హొయలే వేరు. కిల్లింగ్ లుక్స్‌తో, కళ్లతో మాట్లాడే అందంతో ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. ఒకప్పుడు క్లాసిక్ పాత్రల్లో మాత్రమే కనిపించిన అనన్య, ఇప్పుడు ఫుల్ గ్లామరస్ అవతార్‌లో దర్శనమిస్తోంది. ఇది చూసిన నెటిజన్లు, ఇమే మల్లేశం భామననే.. అంటూ ఆశ్చర్యపోతున్నారు. ప్రత్యేకంగా, ఆమె తన సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను పెంచుకునే దిశగా ముందుకు సాగుతుందనే అభిప్రాయం కలుగుతోంది. డిజిటల్ ప్రపంచంలో యాక్టివ్‌గా ఉంటూ, నిత్యం హాట్ ఫొటోషూట్‌లతో ఫ్యాన్స్‌ను ఉ ర్రూతలూగిస్తోంది. ఇటీవల ఆమెను వెబ్‌సిరీస్‌లు, మిడియం రేంజ్ సినిమాలు కూడా పలకరిస్తున్నాయట. ఆమె గ్లామర్ గేమ్ మరింత పెంచుకుంటూ వెళితే, టాలీవుడ్‌లో టాప్ గ్లామరస్ హీరోయిన్‌గా మారేందుకు సమయం చాలా దూరం లేదని అంటున్నారు. సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన అనన్య నాగళ్ల, భవిష్యత్తులో మరింత వైవిధ్యమైన పాత్రలతో రాణిస్తుందా లేక ఫుల్ గ్లామర్ రూట్‌లోకి వెళ్లిపోతుందా? అనే చర్చ మాత్రం ఇండస్ట్రీలో నడుస్తోంది. ఏదేమైనా, ఆమె తాజా గ్లామరస్ ఫొటోషూట్‌లు మాత్రం టాలీవుడ్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారాయి.



### తెల్లని చీరలో అనసూయ అందం.. స్టన్నింగ్ లుక్స్!

టెలివిజన్ స్క్రీన్‌పై గ్లామర్ తో టాలెంట్‌తో స్పెషల్ క్రేజ్ అందుకున్న అనసూయ భరద్వాజ్ తాజాగా సోషల్ మీడియాను తన అందంతో షేక్ చేస్తోంది. యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించి, సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసిన ఈ స్టార్ బ్యూటీ, ప్రతి అప్‌డేట్‌తో అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోషూట్ మరింత వైరల్‌గా మారింది. తెల్లని చీరలో ఆమె చూపిన హావభావాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పాలి. ఈ ఫోటోల్లో అనసూయ సంప్రదాయ హుదాను మోడ్రన్ టచ్‌తో ప్రదర్శించింది. తెల్లని చీరకు మ్యాచింగ్ బ్లాక్ బ్లౌజ్ ధరించి, డిజైనర్ నగలతో తన లుక్‌ను ప్రత్యేకంగా మలుచుకుంది. కురులను వదులుగా ఒదిలిపెట్టి, స్టైలిష్ ఇయర్ రింగ్స్‌తో తన గ్లామర్‌ను ఇంకాస్త పెంచేసింది. హెూలి ఫెస్టివల్ కాన్సెప్ట్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలకు నెటిజన్లు విపరీతమైన రెస్పాన్స్ ఇస్తున్నారు. సాధారణంగా అనసూయ ఇలాంటి డిఫరెంట్ స్టైల్ షూట్స్‌కు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రత్యేకించి ఆమె మోడర్న్ వేర్‌తో పాటు ట్రెడిషనల్ లుక్‌లో కూడా అద్భుతంగా మెరిసిపోతుంది. ఈ సారి స్పెషల్ డిజైన్‌తో ఉన్న చీరను ఎంచుకోవడం విశేషం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించిన తన ఆసక్తిని ఈ ఫోటోల్లో స్పష్టంగా చూపించింది. ఈ ఫోటోషూట్ అనసూయ స్టైల్ క్వీన్‌గా మారిపోయిందనే టాక్ తెచ్చిపెట్టింది. ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన ఈ ఫోటోలపై సెలబ్రిటీలతో పాటు ఫ్యాన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. సో బ్యూటీఫుల్ అంటూ కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి



## అందాల సీతాకొక చిలుక

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా, ఫ్యామిలీతో ఎంత ఎక్కువ సమయం కేటాయిస్తున్నా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ మ్యాగజైన్‌లపై కవర్ ఫేజీల కోసం ఫోటో షూట్స్ ఇస్తూనే ఉంటుంది. తాజాగా బజార్ ఇండియా కోసం ఆలియా భట్ సీతాకొక చిలుక రూపంలో కనిపించింది. అందమైన సీతాకొక చిలుక మాదిరిగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బజార్ ఇండియా సోషల్ మీడియా పేజీలో ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అయ్యాయి.



## అందాల పూజ ఎర్ర గులాబీ

టాలీవుడ్‌లో ఒక లైలా కోసం, ముకుంద సినిమాలతో అడుగు పెట్టిన పూజా హెగ్డే పెద్దగా గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోక పోవడంతో బాలీవుడ్‌కి వెళ్లింది. అక్కడ మొహెంజదారో సినిమాలో నటించింది. ఆ సినిమా తర్వాత మళ్లీ టాలీవుడ్‌లో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన దువ్వాడ జగన్నాథం సినిమాలో నటించింది. ఆ సినిమాలో పూజా హెగ్డే గ్లామర్‌తో మెప్పించింది. అంతే కాకుండా నటనతో సరికొత్తగా కనిపించింది. అందుకే టాలీవుడ్‌లో దువ్వాడ జగన్నాథం తర్వాత వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. దాదాపుగా ఐదేళ్ల పాటు టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా సినిమాలు చేసింది.

పూజా హెగ్డే తక్కువ సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరోలు అల్లు అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్, మహేష్ బాబు, వరుణ్ తేజ్, అఖిల్‌లతో వర్క్ చేసే అవకాశాలు దక్కించుకుంది. ఆ క్రమంలో భారీ విజయాలను కూడా సొంతం చేసుకుంది. కానీ ఈమధ్య కాలంలో పూజా హెగ్డేకి కాలం కలిసి రావడం లేదు. ఆమె నటించిన ఏ ఒక్క సినిమా బాక్సాఫీస్ వద్ద ఆడలేదు. దాంతో గత రెండు సంవత్సరాలుగా టాలీవుడ్‌కి దూరంగా ఉ ంది. ముఖ్యంగా ప్రభాస్‌తో నటించిన రాధేశ్యామ్ సినిమా తర్వాత పూజా హెగ్డే ఇండస్ట్రీలో కనిపించకుండా పోయింది. ప్రస్తుతం బాలీవుడ్, కోలీవుడ్‌లో సినిమాలు చేస్తున్న ఈమె అక్కడ హిట్ కోసం ప్రయత్నాలు చేస్తుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా పూజా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463